
వేట మొదలైంది
అడపా చిరంజీవి

# వేట మొదలైంది

రచన
**అడపా చిరంజీవి**
9989043117
8309007803
© సర్వహక్కులు రచయితవి

ప్రథమ ముద్రణ: , 1988-2000 మధ్యకాలంలో ప్రచురణ
ద్వితీయ ముద్రణ: జూలై, 2021
e-book (kinige.com): , జూలై, 2021

వెల: రూ. 90/-

కవర్ డిజైన్, బుక్ వర్క్: **ముమ్మిడి హరి ప్రసాద్**
7680808811

ప్రచురణ:
**వెంకటరమణమ్మ గ్రంథమాల**
డోర్ నెంబర్ 2-21-2,
మాధవనగర్ కాలనీ,
కాకినాడ - 533 003,
తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

# వేట మొదలైంది

**ట్రాం**బెటస్ నదిని క్రాస్ చేసి సతతహరితారణ్యం మీదుగా ప్రయాణించ సాగింది జంబోజెట్ 737.

ఆ ఫ్లయిట్‌లో ప్రయాణిస్తున్న వారిలో ముఖ్యులు ప్రొఫెసర్ ఫ్రెడ్రిక్ ఇర్విన్‌షా! ఆయన యం.యస్.సి., చేసి జంతుశాస్త్రం మీద ఒక కొత్త విషయాన్ని కనుగొని పి.హెచ్.డి. పట్టా పొందారు. ప్రస్తుతం ఇర్విన్‌షా గ్రావో పారా కంట్రీలో లూసీనా యూనివర్సిటిలో జువాలజీ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

ప్రతి సంవత్సరం 'జారీ' నదిని ఆనుకుని వున్న 'బెంటస్' అనే చిన్న పట్టణంలో ఒక యూనివర్సిటీలో ప్రొఫెసర్స్ సమావేశాలు విధిగా జరుగుతుంటాయి. గ్రావోపారా చుట్టుపక్కల ఉన్న కొన్ని రాష్ట్రాల నుంచి కొందరు సమావేశమవుతుంటారు.

యూనివర్సిటీలలో ప్రస్తుత విద్యా విధానమెలా ఉంది? ఏమైనా మార్పులు చెయ్యాలా? విద్యాభివృద్ధికి చేపట్టవలసిన నూతన కార్యక్రమాలు మొదలైన విషయాల గురించి, పి.హెచ్.డి. పూర్తి చేసినవారు ఏఏ నూతన విషయాలను కనుగొనడం జరిగింది? వాటి థియరీ, ప్రిన్సిపుల్స్ ఏమిటి అనే పరిశోధన అంశాలను సుదీర్ఘంగా చర్చించుకుంటారు.

ఫ్లయిట్ కాబిన్‌లో పది సీట్లలో ఆశీనులై ఉన్నారు. ఇర్విన్‌షా బృందం. పైలట్, కో పైలట్‌లు తమ కాబిన్‌లో కూర్చుని దృష్టిని వినీలాకాశం మీద నిలిపి కేర్‌ఫుల్‌గా ఫ్లయిట్‌ని కంట్రోల్ చేస్తున్నారు.

"డాడ్, ఏమిటి ఆలోచిస్తున్నారు?" పక్కనే వున్న తండ్రిని అడిగింది నిమ్మీ.

"నథింగ్ బేబీ, జరగబోయే సమావేశం గురించి ఆలోచిస్తున్నాను" అన్నాడు ఇర్విన్‌షా. నిమ్మీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్నది.

"డేవిడ్... నేను తెమ్మన్న పత్రాలన్నీ తెచ్చావా?" అడిగాడు ఇర్విన్‌షా తన అసిస్టెంట్‌ని.

"యస్ సర్... అవన్నీ ఫైలుతో సహా తెచ్చాను" చెప్పాడు డేవిడ్.

"గుడ్ బోయ్" మెచ్చుకున్నాడు ఇర్విన్ షా.

ఎయిర్‌హోస్టెస్ జాస్మిన్ ఒక్కొక్కరి దగ్గరికొచ్చి ఏం కావాలో అడిగి, వారికి కావలసినవి సప్లయ్ చేస్తున్నది. ఇర్విన్‌షా వెనుక సీట్లో కూర్చున్న విన్సెంట్‌ని అడిగింది. అతను షా బాడీగార్డ్. మంచి బలాఢ్యుడు. ఒక్కసారిగా నలుగురు వ్యక్తుల్ని చావబాదగలడు.

"ఏం అడిగినా యిస్తావా?" స్వచ్ఛమైన ఇంగ్లీష్‌లో అడిగాడు.

"విత్ ప్లెజర్" అంది తీయగా ఎయిర్‌హోస్టెస్ జాస్మిన్.

పక్కనే కూర్చున్న తన భార్య డిమోలాకి విన్పించనంత మెల్లగా అడిగాడు విన్సెంట్. "అయ్ వాంట్ ఓన్లీ వన్ కిస్" అని.

మనసులో కోపగించుకున్నా పైకి మాత్రం చిరునవ్వుతో "యూ నాటీబోయ్.. ప్లీజ్ టెల్ మి.. వాట్ డు యు వాంట్?" అంది.

"ఏమిటి అడుగుతున్నాడు?" అనుమానంగా చూస్తూ ప్రశ్నించింది డిమోలా, బ్రెడ్ తినడం ఆపి.

కంగారు పడిపోయాడు విన్సెంట్. "అబ్బే... ఏంలేదు. నాకు ఇండియన్ బీర్ కావాలి" అనేశాడు.

"సారీ సర్.. ఇండియన్ బీర్ వుండదు. అమెరికన్ బీర్ వుంటుంది" అంది జాస్మిన్.

మౌనంగా తలాడించాడు విన్సెంట్.

వెనుకగా కూర్చున్న ఇర్విన్‌షా విద్యార్థులు ఐదుగురిని ప్రశ్నించి ఎవరికి కావలసినవి వాళ్లకు సప్లయ్ చేసింది జాస్మిన్.

తాము కూడా ఆ సమావేశానికి వస్తామని ఇర్విన్‌షాను రిక్వెస్ట్ చేసి, వచ్చారా అయిదుగురు విద్యార్థులు. వాళ్ళు పి.హెచ్.డి. పూర్తి చెయ్యడానికి రెండు సంవత్సరాలుగా కృషి చేస్తున్నారు. కాని యింతవరకు వారి కృషి ఫలించలేదు. కనీసం ప్రొఫెసర్స్ సమావేశంలోనైనా తమకు ఏదైనా సబ్జెక్టు దొరుకుతుందన్న ఆశతో ప్రయాణమయ్యారు.

మౌనంగా సాఫ్ట్ డ్రింక్స్ తీసుకుంటున్నారు ఇర్విన్‌షా, డేవిడ్, నిమ్మీలు.

ఏవేవో కబుర్లు చెబుతూ భార్యాసమేతంగా బీర్ సిప్ చేస్తున్నాడు విన్సెంట్.

విద్యార్థులు అయిదుగురు తమ సబ్జెక్టు గురించి చర్చించుకుంటూ క్రీమ్ బిస్కెట్స్ ఖాళీ చేస్తున్నారు.

జాస్మిన్ పైలెట్ కాబిన్ డోర్ తెరిచి లోనికి ప్రవేశించింది.

"కమాన్ డియర్.. మాకేం తెచ్చావ్?" నవ్వుతూ ప్రేమగా అడిగాడు కో-పైలెట్ మధు.

జాస్మిన్, మధు ప్రేమించుకున్నారు. కాలక్రమంలో వాళ్ళ ప్రేమకు పునాది వేసింది.

"రోజూ మీరేం తీసుకుంటారో అది" అంది.

"నాకు మాత్రం ఒకటి స్పెషల్..." అన్నాడు మధు.

"ఏమిటది?" ప్రశ్నించింది జాస్మిన్.

"అదే..." అన్నాడు.

అర్థం చేసుకున్న తర్వాత మొహం మీద కోపం తెచ్చుపెట్టుకుని "యూ.." అంది.

ఫ్లయిట్ కంట్రోల్‌ని ఆటోమేటిక్ పైలెట్‌లో వుంచిన పైలెట్ వాళ్ల వాలకాలు చూసి పకపకా నవ్వాడు.

'కిమేరిన్ అండ్ కిమేరిన్' కంపెనీ తయారుచేసిన పుష్టికరమైన ఆహార పదార్థాలు గల రెండు ఫుడ్ టిన్స్‌ను యిరువురికీ యిచ్చి, తనో టిన్ ఓపెన్ చేసి స్పూన్‌తో తినసాగింది జాస్మిన్.

విమానంలోంచి వినీలాకాశం, కింద కీకారణ్యం – చెట్ల గుంపులు, సెలయేళ్లు, కొండ గుట్టలు చాలా రమ్యంగా గోచరిస్తున్నాయి. ప్రకృతి వింత శోభను సంతరించుకుని చాలా అద్భుతంగా కనిపిస్తున్నది.

తినడం ఆపి "బ్యూటిఫుల్ జంగిల్..." అన్నాడు మధు. ఇప్పటికి ఎన్నోసార్లు అటువైపు ప్రయాణిస్తూ ఆ ప్రకృతిని చూసినప్పటికీ అతనికి కొత్తగానే ఉంది. అదే వింత! అది ఆ అడవి మహత్యం మరి.

* * *

గూడెం మొత్తం కింజోరి కేకతో ప్రతిధ్వనించింది.

వేదిక ముందు నిలబడ్డ గూడెం వాసులంతా ఆ కేకతో అదిరిపోయారు.

ఎవ్వరికీ మాట్లాడే ధైర్యం లేదు.

గుడ్లప్పగించి చూస్తున్నారు తప్పితే, ఎవ్వరి పెదాలు కదలడం

లేదు.

వాళ్ల నాయుకుడు కింజోరి ఆకారం చూస్తేనే వాళ్లు జడుసుకుంటారు. ఇక ఆయన కేక వింటే వేరే చెప్పక్కరలేదు.

అంతటా నిశ్శబ్దం....

వేదిక పక్కనవున్న బింజూరా వృక్షం కొమ్మలు ఊగుతూ – ఆకులు గలగల చప్పుళ్ళు చేస్తున్నాయి.

గుడ్లు మిటకరించి అందరివంకా తేరిపారజూసాడు కింజోరి.

రాతి చప్టామీద నిశ్శబ్దంగా కూర్చున్నాడు కింజోరి. ఎదురుగా తలలు వంచుకుని నిలుచున్న యువతీ యువకులవైపు తేరిపార చూశాడు.

తన ఆసనం పక్కనే నిలుచున్న మంత్రవేత్త మిడుంగా వైపు తిరిగి స్పానిష్ భాషలో అరిచాడు కింజోరి. "మిడుంగా... మన తండా గుంటడు చేసిన తప్పిదాన్ని వివరించు" అని.

మంత్రవేత్త మిడుంగా గొంతు సవరించుకున్నాడు. "చిత్తం దొరా.." అని తప్పిదం చేసిన యువతీ యువకుల వైపు తిరిగి "మన తండా వాడయిన వీడు మన జాతి గుంటను ప్రేమించినా, పెళ్ళాడినా తప్పులేదు. కాని యీ గుంటడు మన జాతి నియమాలను, ఆచార వ్యవహారాలను, మన తండా కట్టుబాట్లను వుల్లంఘించి మన శత్రు తండాజాతి గుంటను ప్రేమించడమే కాక, ఆమెతోనే తన మనువు చేయమని తండా నాయకుడైన మీ వద్దకు వచ్చి చెప్పటమే దుస్సాహసం" అన్నాడు.

మెళ్ళో ఎముక పూసల దండను ఒకసారి సవరించుకుని గట్టిగా దగ్గాడు కింజోరి. మరుక్షణం అతని మొహం గంభీర ముద్రను దాల్చింది.

వెనిజ్యూలాకి రెండు వందల కిలోమీటర్ల దూరంలోగల కీకారణ్యంలో రెడ్ ఇండియన్స్ తెగ వుంది. ఆ తెగలో రెండు జాతులు ఆ అడవిలో నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నాయి. అవి భీలు, బిరుండా జాతులు. కాని ఒక జాతి అంటే మరో జాతికి పడదు. ఇరు జాతులు బద్ధ శతృత్వంతో కలహాలను పెంచుకుంటూ, ఒక్కో సమయంలో ఇరుపక్షాలు పోరుకి సిద్ధపడి తమ జాతిని నాశనం చేసుకుంటూ జీవిస్తున్నారు.

కాని యీ రెండు తండాలలో కొంత మెరుగయిన తండా పేరు భీలూ తండా. ప్రస్తుతం కింజోరి నాయకత్వంలోని తండా భీలూ.

నిశ్శబ్దంగా పైకి లేచాడు కింజోరి. ఒక్క మాట కూడ మాట్లాడలేదు. ఏదో విపత్తు జరగబోతోందని గ్రహించేశారు – నాయకుని తత్వం తెలిసిన తండావాసులు. శిలాప్రతిమల్లా చూడసాగారు.

ఎంత వేగంగా కదిలాడో అతనికే తెలియదు.

ఇరువైపుల పదనుగా ఉన్న మూడు మూరల పొడవైన రాతి ఖడ్గం, కింజోరి వీపు వద్దనున్న చర్మపు పట్టీలోంచి ఎంత వేగంగా వచ్చిందో – అంతకంటే వేగంగా తప్పిదం చేసిన యువకుని కంఠాన్ని తెగ నరుక్కుపోయింది.

చెట్టున వున్న బింజూరా బొండాన్ని తెగ నరికితే ఎలా పోతుందో అలా ఆ యువకుని తల మొండెంనుంచి వేరై పోయి అల్లంత దూరానికి విసిరినట్లు పడిపోయింది.

అంతే...

మెడ తెగిన కోడిలా ఎగిరెగిరి పడుతున్నది ఆ యువకుడి మొండెం. రక్తం వరదగా కారింది.

రక్తంతో తడిసిన ఆ ఖడ్గాన్ని, భీకరరూపు దాల్చిన కింజోరి వదనాన్ని చూస్తున్న ఆ బిరుండా తండా స్త్రీ గజగజమని వణికిపోసాగింది. నిలువెల్లా ఆమె అవయవాలు కంపించసాగాయి. ఇటువంటి దారుణ సంఘటన ఆమె జీవితంలో చూడలేదు.

కింజోరి వంక భయంగా చూసింది.

క్షణం కళ్ళు మూసుకుని తెరిచి, ఆసనం మీద కూర్చున్నాడు కింజోరి.

తండా వాసులంతా భక్తిప్రపత్తులతో నిలుచునే ఉన్నారు.

ఆ నిశ్శబ్ద నిశీధిలో కింజోరి కంఠం ఖంగున మోగింది. "మన శత్రు తండా అయిన ఈ బిరుండా జాతి స్త్రీని, మన తండా గుంటడు ప్రేమించడం, పెళ్ళాడటం అనేవి మన తండాకే అవమానకరమైన విషయం. దీనికి సరైన శిక్ష ఇదేనని నేను భావిస్తున్నాను" అందరి వంకా చూస్తూ గంభీరంగా చెప్పాడు.

బిరుండా స్త్రీవైపు చూసాడు కింజోరి. ఆమె గుండెలు దడదడలాడాయి.

"నీ తప్పు వున్నప్పటికీ నన్ను శిక్షించను. నిన్ను శిక్షించే అధికారం మా 'కింటూ' దేవత నాకు యివ్వలేదు. ఆలాగని ఇటువంటి తప్పిదం నువ్వు మరోసారి చేస్తే, నిన్ను క్షమించను. జ్ఞాపకముంచుకో... వెంటనే మీ గూడేనికి పో..." గద్దించాడు కింజోరి.

అతని మాటలకు అదిరిపోయిన ఆ స్త్రీ ఇక మరొక్క క్షణం అక్కడ నిలువక వెనుతిరిగి తమ గూడెంవైపు పరుగు తీసింది.

సాయంత్రం సమయం కావచ్చింది.

మహాగని వృక్షాల మొదళ్లను పునాదిగా చేసి నిర్మించిన తమ

తమ గుడిసెల్లోకి చేరుకున్నారంతా.

అదే సమయంలో దడదడలాడుతూ కుండబోతగా ప్రారంభమైంది వర్షం.

ఉరుములు మెరుపులతో అడవి దద్దరిల్లిపోతున్నది.

ఉండిండి పిడుగులు పడుతున్నాయి.

* * *

బెంటస్ పట్టణం నుంచి జంబోజెట్ 737 తిరుగు ప్రయాణమైంది. ప్రొఫెసర్ ఫ్రెడ్రిక్ ఇర్విన్‌షా బృందం జారీ నదిని క్రాస్ చేసి గ్రావోపారా దారి పట్టింది.

120 కిలోమీటర్లు నిర్విరామంగా ప్రయాణించింది. గ్రావోపారా నుంచి బెంటస్‌కి మధ్య దూరం నాలుగు వందల ఇరవై కిలోమీటర్లు. మరో అయిదు కిలోమీటర్ల దూరం క్షణంలో వెనకబడిపోయింది.

సరిగ్గా అదే సమయంలో ఎంటరయింది కీకారణ్యం. అది సతతహరితారణ్యం.

"గురువుగారూ.. మీకు మేం చాలా ఋణపడి ఉన్నాం" ఆనందాతిశయంతో అన్నాడో విద్యార్థి.

"ఏ విధంగా?" ప్రశ్నించాడు ఇర్విన్‌షా.

"ప్రొఫెసర్స్ మీటింగ్ ఇంత బాగా జరుగుతుందని నేను అనుకోలేదు" కూల్‌గా జవాబిచ్చాడు.

మిగిలినవాళ్ళు రకరకాల కామెంట్స్ చేసారు.

ఇర్విన్‌షా తృప్తిగా నవ్వుకుని, తన ముందు సీట్‌లో కూర్చున్న డిమోలా నుద్దేశించి "డిమోలా.. సన్నగా ఎర్రగా ఉన్న ప్రొఫెసర్ ఎవరో గుర్తించావా?" అని అడిగాడు.

డిమోలా భుజం మీదుగా వెనక్కి చూసి "మనిషి కళ్లల్లో ఉండే రాడ్స్, కోడ్స్ కణాలమీద విశిష్ట పరిశోధనలు సల్పి ప్రపంచ ప్రఖ్యాతిని ఆర్జించిన భారతీయుడు – చంద్రఘోష్ కదూ!" అందామెతన భారీ శరీరాన్ని కష్టంగా కదిల్చి.

"యస్..." అంటూ ఆమెను మెచ్చుకున్నాడు.

నిమ్మీ, డేవిడ్ వెనక సీట్లలో కూర్చున్నారు.

ఎవరూ వెనుతిరిగి వాళ్ళను చూసే స్థితిలో లేరు. అంతా ఏవేవో కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఆ ఇరువురి పెదవులు దగ్గరకు వస్తున్నాయి. ఎవరయినా చూస్తారేమోనని నిమ్మీకి భయంగానే ఉంది. ఆమె పెదవులు అదురుతున్నాయి.

సరిగ్గా అదే సమయంలో విమానం అటూ ఇటూ రెక్కలు తెగిన పక్షిలా వూగిసలాడసాగింది.

డేవిడ్, నిమ్మీల పెదవులు కలుసుకోలేదు.

అంతా గందరగోళం అయిపోయింది. ఒకరిమీద ఒకరు పడిపోతున్నారు. ఏం జరిగి వుంటుందో ఎవరికీ ఏమీ అర్థం కాలేదు.

* * *

సమయం సాయంత్రం అయిదు కావస్తోంది.

రెండు మగ్స్‌లో పొగలుకక్కే కాఫీ వారిరువురికీ ఇచ్చింది జాస్మిన్.

వేడి వేడి కాఫీ గొంతు దిగేసరికి వారిలో నూతనోత్సాహం ప్రవేశించింది వారిలో. కాఫీ సిప్ చేస్తూ ఆ జంగిల్‌లో వృక్షాలు, శిఖరాగ్రాలను, ఎగుడు దిగుడు ప్రదేశాలు చూసస్తూ ప్రకృతి సంతరించుకున్న అందాలకు ముగ్ధులయ్యారు.

పైలట్ చూడకుండా జాస్మిన్ చేతిని మృదువుగా స్పర్శించి వదిలాడు మధు.

జాస్మిన్ చిరునవ్వు నవ్వి కొంటెగా చూసిందతని వైపు.

"మీరిద్దరూ నాకు పార్టీ ఎప్పుడిస్తారు?" అడిగాడు పైలట్.

"పార్టీ దేనికి?" అమాయకంగా అడిగింది జాస్మిన్.

"సక్సెస్ అయిన మీ ప్రేమ సందర్భంగా..." అన్నాడు పైలట్.

లవర్స్ ఇద్దరూ తొట్రుపడి, ఆ వెంటనే పైలెట్‌తోపాటు నవ్వేశారు.

అదే క్షణంలో...

కంట్రోల్ రాడ్‌ని మరో ఏంగిల్‌లోకి తిప్పాడు పైలట్.

నిముషం బాగానే ప్రయాణించింది.

ఆ మరుక్షణం....

పైలెట్ ముందుకు చూసి తృళ్ళిపడ్డాడు. ఎదురుగా చాలా వేగంగా ఎగిరి వస్తున్నది ఓ పక్షి.

అది పిల్సానియా జాతి పక్షి. దాని రెక్కలు నీలం రంగులో వుండి, మిగిలిన భాగమంతా ఎరుపు రంగులో వుంటుంది. ఆరకం పక్షులు కేవలం బింజూరా వృక్షాల మీద మాత్రమే నివసిస్తాయి. కొన్ని వేల అడుగుల ఎత్తున కొన్ని గంటలపాటు నిర్విరామంగా అవి ఎగురగలవు. డేగ సైజులో కత్తిలాంటి ముక్కును కలిగి వుంటాయి.

ఎన్నో వేల అడుగుల ఎత్తున ఎగురుతూ అవి ఆహారాన్ని పసికడతాయి. సాధారణంగా అవి అడవిలో నివశించే రెడ్ ఇండియన్స్ శవాలను పీక్కుని తింటాయి. భీలూ జాతి వాళ్ళకి ఒక నమ్మకం వుంది. పిల్సానియా పక్షులు, చనిపోయిన తమవాళ్ల శవాలను తింటే అది తమ జాతి అదృష్టం, గౌరవంగా భావిస్తారు. అందుకుగాను చనిపోయిన

వాళ్ళను వాళ్లు ఏర్పరచుకున్న స్మశానంలో పడేస్తారు. తర్వాత ఆ శవాలను పసిగట్టిన పిల్సానియా పక్షులు కిందికి దిగి శవాలను పీక్కు తింటాయి. ఒక శవాన్ని వంద పక్షులు నిముషంలో తినేస్తాయి. అంతకుమించిన వేగంతో ఎగురుతాయి. అవి శవాన్ని తినగా మిగిలిన ఎముకల గూడును భీలూ తండావాళ్ళు ఒక గుహలో వుంచి, దాన్ని రాతితో మూసేస్తారు. పిల్సానియా పక్షులను వాళ్లు గౌరవిస్తారు. కనుకనే వాళ్ళ నాయకుడు కింజోరీ తన ఆసనం వున్న రాతిచప్టా పక్కన ఆ పక్షులు నివసించే బింజూరా వృక్షాన్ని ప్రతిష్టాత్మక చిహ్నంగా వుంచాడు. అది వాళ్ల తరాలనాటి ఆచారం.

క్షణంలో కంట్రోల్ రాడ్‌ని పక్కకి తిప్పాడు పైలెట్. కానీ ప్రయోజనం లేకపోయింది. అప్పటికే సమయం మించిపోయింది.

అమెరికన్ న్యూ మోడల్ స్పెషల్ జంబోజెట్ 737 ప్రొఫెల్లర్‌లో పిల్సానియా పక్షి యిరుక్కుపోయింది. ఆ తర్వాత దాని శరీరం తునాతునకలు అయిపోయింది.

అందంగా వుండే దాని రెక్కల యీకలు వూడిపోయి గాలిలో వెదజల్లబడి నీలం చుక్కల్లా ఎటో ఎగిరిపోయాయి.

విమానం ఒక్క జర్క్ యిచ్చి అటుయిటు ఊగసాగింది.

పైలెట్ కాబిన్‌లో ముగ్గురికీ కంగారు ఎక్కువయింది.

మధు, జాస్మిన్ చేతుల్లోని కప్పులు ఏ మూలకో ఎగిరిపడ్డాయి. జాస్మిన్ విసురుగా మధు మీద పడింది. ఇద్దరూ కట్ట కట్టుకుని కింద పడ్డారు.

పైలెట్ నిలువెల్లా కంపించిపోయాడు. అతనికేమీ పాలుపోవడం లేదు. ప్రొఫెల్లర్‌లో పక్షి దూరిందని తెలుసు. ఆ కారణంగా ప్రొఫెల్లర్

పనిచేయడం మానేసిందని తెలుసు. కాని ఆ విమానాన్ని యిప్పుడెలా కంట్రోలు చెయ్యాలో అతనికి తెలియడం లేదు.

ఏవేవో మీటలు సరిచేస్తూ, మరలు తిప్పుతూ, కంట్రోల్ రాడ్‌ని బిగించి పట్టుకున్నాడు. ఆ ఊపులో, క్షణంలో వెయ్యి అడుగులు కిందకి ఏటవాలుగా వాలిపోయింది. మరో అయిదు వందల అడుగులు దిగిపోయింది విమానం. అటు యిటు జర్కులు యిస్తూ.

పెద్ద శబ్దమైంది. ఆ వెంటనే జంబోజెట్ ఒక రెక్క పర్వత శిఖరాగ్రానికి కొట్టుకుని విరిగి, గాలిలో విష్ణుచక్రంలా శరవేగంతో అడవి మీదకి యుద్ధానికన్నట్లుగా ఎగిరిపోయింది.

జంబోజెట్ కాబిన్‌లోంచి మూల్గులు, అరుపులు లీలగా వినిపిస్తున్నాయి.

“మధు...నా చెయ్యి” అంటోంది బాధగా జాస్మిన్.

బెణికిన ఆమె చెయ్యిని పట్టుకుని ఒత్తబోయి ఒక మూలకుపోయి పడ్డాడు మధుబాబు.

“మీరెవరూ కంగారు పడకండి. అంతా సవ్యంగానే వుంది” అనబోయి ఆఖరి క్షణంలో ఆ మాటల్ని మింగేసాడు పైలెట్. “మధు.. అందరికీ పారాచూట్స్ ఇచ్చి కిందికి తోసెయ్. కమాన్ మూవ్..”

జాస్మిన్‌తోపాటు పైకిలేచి, అతి కష్టంమీద ప్రయాణికుల కాబిన్‌లోకి వచ్చాడు మధు.

“మిస్టర్ మధుబాబు... వాట్ హేపెండ్?” సీటును బిగించి పట్టుకున్న ఇర్విన్‌షా ఆందోళనగా అడిగాడు.

“డోంట్ టాక్, షాలో మి.. మరో కొద్దిక్షణాల్లో ప్లేన్ కూలిపోబోతోంది” అరిచాడు అతడు. గుండెలుగ్గబట్టుకుని అతని వెనుకే

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/book/Veta+Modalaindi](http://kinige.com/book/Veta+Modalaindi)

* * *